తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
11 నవంబర్ 2025
పేజీలు : 10
Follow :

### పర్యాటక కేంద్రంగా
# కోంటూరు చెరువు



- మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ
- మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 10 (జనం సాక్షి):** మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. మెదక్ జిల్లా మెదక్ మండలంలో సోమవారం కోంటూర్ పెద్ద చెరువులో 100% రాయితీతో ఉచితంగా చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశములో మాట్లాడుతూ రూ 35వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, గృహ లక్ష్మి, మహాలక్ష్మి పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి 100% రాయితీ తో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మెదక్ మండలం కోంటూర్ పెద్ద చెరువులో 1,84,500 చేప పిల్లలు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత మత్స్య శాఖ అధికారులు మత్స్య సహకార సంఘ సభ్యులతో కలిసి విడుదల చేశారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు.మెదక్ శాసన సభ నియోజకవర్గ పరిదిలోని (546) చెరువులు కుంటలలో (రూ.200.88) విలువ గల (211.39) లక్షల చేప పిల్లలు సరఫరా చేయబడునని తెలిపారు. ఇందులో భాగంగా (39) పెరినియల్ చెరువులలో (63.28) లక్షల 80-100 ఎమ్ ఎమ్ సైజు గల చేప పిల్లలు, (507) మిగతా 6లో..

# డాక్టర్ మాధవ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్వే పనులకు భూమి పూజ

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు
- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి
- డాక్టర్ మాధవ రెడ్డి ఉచిత వైద్య సేవలకు దక్కిన గౌరవం
- మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా
- 6 గ్రామాలు, 13 గిరిజన తాండాలలో 5వేల ఎకరాలకు సాగు నీరు అంద నుంది



**వనపర్తి బ్యూరో నవంబర్ 10 జనంసాక్షి** వనపర్తి నియోజకవర్గంలోరాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక చొరవతో ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు 5 వేల ఎకరాలకు సాగు నీరు అందించే, కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మార్చి 2 తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వనపర్తి బహిరంగ సభలో వనపర్తి పట్టణంలో, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేసిన, డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి పేరును ఖరారు చేసిన సమయంలో సభలో హర్షధ్వనులు హోరెత్తాయి. సోమవారం మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట సర్వే పనులకు చిన్నారెడ్డి భూమి పూజ చేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ జూరాల, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, బీమా ఇరిగేషన్ ప్రాజెక్టుల నుంచి ఎలాంటి సాగునీరు అందక ,కాశిం నగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలకు, మిగతా 2లో..

# ప్రతి ఒక్కరికీ రేటినో స్కోపి పరీక్షలు

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో నవంబర్10 జనంసాక్షి** జిల్లాలో వైద్య శాఖ ద్వారా గుర్తించిన మధుమేహం వ్యాధిగ్రస్తులు ప్రతి ఒక్కరికి రేటినో స్కోపి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినో స్కోపి అత్యాధునిక సాంకేతిక పరికరం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సహాయంతో ముందుగానే రెటినోపతి వ్యాధిని గుర్తించి నివారణ చర్యలకు వంద రోజులు ప్రణాళికలు సిద్దం చేయాల్సిందిగా మిగతా 2లో..



# పంటను దళారులకు అప్పగించొద్దు

- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం
- టిజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

**- సంగారెడ్డి టౌన్ నవంబర్ 10 (జనం సాక్షి)** కంది, సంగారెడ్డి మండలాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సోమవారం టిజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అప్పగించొద్దని, తెలం గాణ ప్రభుత్వం వడ్లకు మద్దతు ధర ఇస్తుందని, ఏ గ్రేడ్ 2389, సాధారణ రకం గ్రేడ్ 2369, సన్నవడ్లకు 2389 బోనస్ 500, మొత్తం 2889గా ఇస్తుంది. కావున ప్రతి ఒక్క రైతు వడ్ల కొనుగోలు మిగతా8లో

# ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

**గద్వాల నడిగడ్డ, నవంబరు 10 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 81 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటికే 76 ప్రారంభించామని, ఇక్కడ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న ,సోయా, కొనుగోలు కేంద్రాలతో పాటు అకాల వర్షాలతో మిగతా6లో





# ప్రతి ఒక్కరికీ రేటినో స్కోపి పరీక్షలు

జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్లతో రెటినో పతి వైద్య పరీక్షల కార్యాచరణ పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

వైద్య పరీక్షలు నవంబర్ 14 నుండి ప్రారంభించి వంద రోజుల్లో జిల్లాలోని ప్రతి మధుమేహం వ్యక్తికి రెటినోపతి వైద్య పరీక్ష నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెటినోపతి వ్యాధి మధుమేహం వ్యాధిగ్రస్తుల కు సోకి క్రమంగా అందత్వం వచ్చే ప్రమాదం ఉంటుందని అందువల్ల ఈ వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన వైద్యం చేయించేచడమే వైద్య పరీక్షల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు ఉపయోగించే రెటినోస్కోపీ అనే అత్యాధునిక సాంకేతిక పరికరాన్ని సమకూర్చుకోవడం జరిగిందని, అవసరమైన మేరకు ఆప్తాల మాలజీలను నియమించుకుని తగిన శిక్షణ ఇచ్చిన గ్రామస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు సమాయత్తం చేయాలని సూచించారు.గత సంవత్సరంలో జిల్లాలోని ఇంటింటికి వెళ్లి 30 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి దాదాపు 20,000 మంది మధుమేహం వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, వారందరికీ ఒక షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించా లని ఇందులో పాజిటివ్ వచ్చినవారికి గుర్తించి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అవసరమైన వారికి సరోజినీ హాస్పిటల్ లేదా ఎల్వీ ప్రసాద్, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ కు సిఫారసు చేయాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, ఉప వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు, ఆప్తాలమాలజీ హెచ్.ఓ. డి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

**గట్టు, నవంబర్ 10 (జనం సాక్షి) :** గట్టు మండలం రాయపురం గ్రామంలో చెత్తతో నిండిపోయిన రహదారులు పక్కనే ప్రభుత్వ పాఠశాల ఉన్నందున విద్యార్థులు అనారోగ్యం పాలవతున్నారని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులను గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**కొత్తపల్లి నవంబర్ 10 (జనం సాక్షి)**
సోమవారం రోజు కొత్తపల్లి మండలం నిడ్జింత గ్రామ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు తీసుకున్న వారు లోకుర్తి మరియమ్మ రూ.56000 చెక్కును వారి భర్త లోకుర్తి సుకుమార్‌కు మరియు ఇంకొక 60 వేల రూపాయల చెక్కును బోయిని రాజుకు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, నాగేష్ గౌడ్ , బాలరాజ్, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నారులకు భోజనం ప్లేట్ల పంపిణీ



**రాజాపూర్, నవంబర్ 10(జనంసాక్షి) :** మండల పరిధిలోని నందిగామ గ్రామా నికి చెందిన బోళ్ళ అంజమ్మ అంగన్వాడి కేంద్రంలో ఆయమ్మగా పనిచేసేవారు. ఈ మద్య కాలంలో మృతి చెందారు. ఆమే జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నందిగామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, అంగన్వాడి చిన్నారులకు బోజనం ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోల్ల నారాయణ,ప్రధానోపాధ్యుడు తిమ్మారెడ్డి,ఉపాధ్యాయురాలు మాధవి, గ్రామస్థులు చెన్నకృష్ణా, సుమన్,ఆంజనేయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన హజరత్ అమీనొద్దీన్ ఔలియా ఉర్సు ఉత్సవాలు

**ఉర్కొండ నవంబర్ 10, (జనం సాక్షి)**
మండలంలోని ఊరుకొండ పేటలో వెలసిన హజరత్ అమినోద్దీన్ ఔలియా (ర.ఆ) ఉరుసు ఉత్సవాలు అంగరంగ వైభవంగా సోమవారం రోజు ముగిశాయి. గందోత్సవం, దీపారాధన, ఖత్మే కురాన్ మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో దర్గాను దర్శించుకుని ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. దర్గా మరియు మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం చివరి రోజు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, ఎస్సై కృష్ణదేవ, స్థానిక మండల నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ మాధవ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్వే పనులకు భూమి పూజ

సాగునీరుకు నోచుకోలేదు. ఈ ప్రాంతాలకు సాగునీరు అందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా 5000 ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రాజెక్టును మంజూరు చేశారని తెలిపారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల మాధవరెడ్డి (కాశిం నగర్ ) లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. బి8 నుంచి రామన్న గట్టు రిజర్వాయర్‌కి నీళ్లు తెచ్చి అక్కడి నుంచి మూడు మూడు లిఫ్టుల ద్వారా ఈ ప్రాంత రైతన్నలకు సాగునీరు అందిస్తామని అన్నారు. మొదటి లిఫ్టు ద్వారా కాసిం నగర్‌కు 1,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని రెండో లిఫ్ట్ దత్తాయపల్లి, అంజరగిరికి 1,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని మూడో లిఫ్ట్ జయన్న తిరుమ లాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి లకు 3,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. సర్వే పనులకు భూమి పూజ చేసుకున్నామని లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శరవేగంగా పూర్తి అవుతాయి అని అన్నారు. సర్వే పనులకు ప్రజా ప్రభుత్వం 22 లక్షలు మంజూరు చేసిందని సర్వే పనులు పూర్తి చేసుకొని డిపిఆర్‌కు సమర్పిస్తారని ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంబడే లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మొదలుపెడతామని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు వనపర్తి నియోజకవర్గం ప్రముఖ డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి పేరు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని త్వరగా పనులు పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందిస్తామని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసి జిల్లెల మాధవరెడ్డి పేరు పెట్టినందుకురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు, నందిమల్ల రాము, కాశీంనగర్ రైతులు, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు పాల్గొన్నారు.



## హెూంగార్డు కుటుంబానికి సాయం



**నాగర్ కర్నూల్, నవంబర్ 10(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లాలో పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గత నెల 24.10.2025 నాడు యాక్సిడెంట్లో చనిపోయిన హెూంగార్డ్ వెంకటస్వామి హెచ్‌జి 940 చనిపోవడం జరిగింది. అందుకుగాను తమ వంతు సాయంగా ఏఆర్ విభాగం నుండి 1,15,500 అలాగే హెూంగార్డ్ విభాగం నుండి 10,5000 అనగా మొత్తం 2,20,500 రూపాయలను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా వెంకటస్వామి భార్య అయిన చేన్నమ్మకు ఇవ్వడం జరిగింది. టూ వీలర్ మీద ప్రయాణాలు చేయాల్సి వచ్చినప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాల్సిందిగా జిల్లా ఎస్పీ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్, ఆర్ఐ రాఘవరావు, ఆర్ఎస్ఐ గౌస్ పాషా, శివాజీ, ప్రశాంత్ తో పాటు హెూంగార్డ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇది విద్యార్థుల విజయం : ఏబీవీపీ




**నాగర్ కర్నూల్, నవంబర్ 10(జనంసాక్షి)**
అఖిల భారత విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ పీజీ (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాల మైదానాన్ని తిరిగి కళాశాల అప్పగించాలని మరియు కళాశాలకు వెళ్లే దారి మట్టి దారి కావడంతో గుంతల మయంగా మారడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జూలై 28న ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా నిర్వహించిన ందుకు ధర్నా ఫలితంగా అధికారులు స్పందించి సిసి రహదారి వెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ దీనికి సహకరించిన సంబంధిత అధికారులు, ముఖ్యంగా కళాశాల ప్రిన్సిపల్ డా. కె గీతాంజలి నూతనంగా ప్రిన్సిపల్ గా బాధ్యతలు తీసుకున్న తక్షణమే కళాశాలకు రోడ్డును దృష్టిలో పెట్టుకొని అధికారులతో మాట్లాడి నియోజకవర్గ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి కళాశాలకు నూతనంగా రోడ్డును వేయించడం జరిగింది. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్‌కు, అధికారులకు, ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన అప్పటికి నేడు ఈ ఫలితం అని అన్నారు. విద్యార్థి సమస్యలు ఎక్కడ ఉన్న విద్యార్థి పరిషత్ ఉద్యమం చేస్తుందని కళాశాల విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో భాగస్వాములు అయి విజయం సాధించినందుకు ఇది విద్యార్థుల విజయం అని అన్నారు. అనంతరం విద్యార్థులకు మైదాన స్థలం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అక్రమంగా ఆక్రమించిన కళాశాలకు చెందిన గ్రౌండ్ ను వెంటనే కళాశాలకు అప్పగించాలని లేనిచో ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, జిల్లా కేలో భారత్ కన్వీనర్ రమేష్, నగర సంయుక్త కార్యదర్శి శివ, మల్లేష్ ఏబీవీపీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో నవంబర్ 10 జనంసాక్షి**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు,అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర ప్రత్యేక పూజలు

**గట్టు, నవంబర్ 10 (జనం సాక్షి) :**



గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర ఆలయంలోని శివమల ధరించిన శివ స్వాముల ఆధ్వర్యంలో కార్తీక మూడో సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం 108 బిల్వాష్టకం 16 మంది శివ స్వాముల ఆధ్వర్యంలో 16 మంది ఒక్కొక్క శివ స్వామి రూపాయి ఎనిమిది బిల్వాష్టికలు స్వామి వారికి సమర్పించుకున్నారు.

# చిన్న బాలయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన చిన్నారెడ్డి



**రేవల్లి, నవంబర్ 10 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలయ్య మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పూసల చిన్న బాలయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్న బాలయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న బాలయ్య లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, సీనియర్ నాయకులు బాలకృష్ణమ నాయుడు, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కళా -ఇందిరమ్మ ఇల్లు

**- గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహాన్ రెడ్డి**





**గట్టు, నవంబర్ 10 (జనం సాక్షి)**
గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని ఆరగిద్ద గ్రామంలో నియోజకవర్గంలో మొట్ట మొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయినవి ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఆరగిద్ద గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లులో మొదటి దశలో మాదిగుండు లక్ష్మి, కుమ్మరి సుజాత,మాలపార్వతమ్మ మంజూరు అయినవి. నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో గట్టు మం డల పరిధిలోని ఆరగిద్ద గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇళ్లు మం జూరు కావడం, నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభించు కోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, నాయకులు మధుసూదన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మానవ అక్రమ రవాణాపై అవగాహన

**వీపనగండ్ల, నవంబర్ 11 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో "మానవ అక్రమ రవాణా విషయం గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీపనగండ్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె.రాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులతో మానవ అక్రమ రవాణా గురించి ఆసక్తికర విషయాలు తెలిపారు. మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి, దాని దుష్ప్రభావాలు, దానికి దారితీసే కారణాలు, మోసపూరిత పద్ధతులు,వాటి నుండి రక్షణ పొందే మార్గాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ భద్రత, జాగ్రత్తలు, చట్టపరమైన సహాయం పొందే విధానాలపై అవగాహన పొందారు. ఆపద సమయంలో 100 సంఖ్యకు ఫోన్ చేయాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి దురు అలవాటులకు బానిస కాకుండా, పాఠ్యాంశాలను శ్రద్ధగా విని వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని అన్నారు. వార్షిక పరీక్షల కోసం ప్రణాళిక ప్రకారం చదవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి.శివగౌడ్, విద్యార్థి కౌన్సిలర్ కల్పన, బోధన,బోధనేతర సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శరణులు ఆంజనేయ మాస్టర్‌కు ఘన సన్మానం

**కృష్ణ, నవంబర్ 10 (జనం సాక్షి):**
మండలం కున్సీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయనికి భక్త బృందంతో విచ్చేసిన ఆంజనేయ మాస్టర్ గిడిగి గ్రామం తరపున మహేష్ స్వామి, పూజారి శరణప్పలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ డిసెంబర్ 3వ తేదిన తంగిడి ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా లక్ష రామ నామ జపం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రామ నామంలో ఉన్నటు వంటి శక్తి ముక్తి మార్గం అని ఈ మహత్తర కార్యంలో కున్సీ గ్రామంలోని భక్తులు పాల్గొని భక్తిని చాటలని కోరారు. సాక్షాత్తు అయోధ్య రామాలయం నుండి పూజ సామాగ్రి తులసి మాల, శాలువా తీర్థం రామ నామ జపంలో పాల్గొనే భక్తులకు ఇవ్వడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమనికి జగత్ గురువులు, ఆధ్యాత్మిక సంతులు, పాల్గొననున్నారని ఈ కార్యక్రమంనికి వచ్చి స్వామి వరి కృపకు పాత్రులు కావాలని అన్నారు. కార్యక్రమం గ్రామ ప్రముఖులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి : సిపిఎం

**వీపనగండ్ల, నవంబర్ 11 (జనం సాక్షి)** : వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సిపిఎం కార్యాలయాన్ని మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడతు పార్టీ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించాలని, రైతు, కూలీ, కార్మిక వర్గానికి, మహిళ సభండ వర్గాల సమస్యలను చెప్పుకునే విధంగా పార్టీ కార్యాలయం,పార్టీ నాయకులు పనిచేయాలన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్య చేయాలని, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామ కన్వీనర్ బాలగౌడ్, సిపిఎం మండల నాయకులు వి. కృష్ణయ్య, నాగరాజ్, ఎల్ఐసి వెంకటస్వామి, గ్రామ నాయకులు వెంకట స్వామి,తిరుపతయ్య, రామకృష్ణ, కురుమయ్య, రంగస్వామి, శ్రీనివాసులు, కురుమయ్య, పరమేష్, సురేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి

**- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 10 (జనం సాక్షి)**

ప్రజా సమస్యల పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఫిర్యాదు పై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు డి. ఎస్పీ, సర్కిల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా లోని పలు ప్రాంతాల నుండి వచ్చిన 10 అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులతో పాటు పోలీస్ స్టేషన్ ల ఎస్ హెచ్ఓలకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజా సమస్యలకు సిబ్బందిని కేటాయించి త్వరితగతిన సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఎలాంటి అల సత్వం చూపకూడదని, ఆయా కేసులలో చేసిన పురోగతిని బాధితులకు తెలియజేయాలనీ అన్నా రు. సోమవారము వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 3,గొడవలకు సంబ ంధించి 2, అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని 1,ఇతర అంశాలకు సంబంధించి 4 పిర్యాదులు రావడం జరిగిందనీ తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**- వనపర్తి జిల్లా ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కె. దివ్యభారతి**

**రేవల్లి, నవంబర్ 10 (జనంసాక్షి)**

బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని గోపాల్ పేట్ ఎంపీడీవో ఆయేషా అంజుమ్ పేర్కొన్నారు. సోమవారం గోపాల్ పేట్ ఎంపీడీవో కార్యాలయంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కే. దివ్య భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కూడా బాల్య వివాహాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన బాలికలు 21 సంవత్సరాలు నిండిన బాలుర లకు మాత్రమే వివాహం జరిపించాలని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వివాహాలు జరిపితే అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం రెండు లక్షల జరిమానా సమాచారం జైలు శిక్ష విధించబడుతుందని అన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే సంబంధిత అధికారుల సహాయంతో అడ్డుకోవాలని, కమిటీ అధికారుల సమన్వయంతో బాలలపై ఉల్లంఘన జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 100 కు సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఎంపీడీవో ఆయేషా అంజుమ్, గోపాల్పేట్ పంచాయతీ కార్యదర్శులు బాలరాజు, పార్వతి, మండల సబ్ ఆర్డినేటర్ లోకేష్, వెంకటయ్య పాల్గొన్నారు.






## బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం

**ఉర్కొండ నవంబర్ 10 (జనం సాక్షి)**

బీసీలు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని బీసీ జేఏసీ నాయకులు ర్యాలీగా వచ్చి మండల ఎమ్మార్వో యూసుఫ్ అలీకి వినతి పత్రం అందజే శారు. సందర్భంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు ఐక్యంగా పోరాడి సాధించు కోవాలని రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు చెరుకు మణికంఠ అన్నారు. స్వాతంత్రం వచ్చి ఇప్పటికీ 78 సంవత్సరాలు పూర్తవుతున్న బీసీలు దాదాపుగా అధికారికంగా 60 శాతంగా ప్రకటించిన వాస్తవంగా బీసీలు 85% ఉన్నప్పటికీ కులాలుగా విభజించి పాలించే విధంగా పాలకులు అనాదిగా బీసీలను అణచి వేస్తూ రాజ్యాధికారంలో బీసీలకు అన్యాయం జరుగుతున్న మాయ మాటలు చెప్పి బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తూరని ఓట్లను దండుకుని బీసీలను చిన్నచూపుచూస్తున్నారని, మనమంతా ఒకే తాటిపై ఉండి బీసీలందరూ పోరాడి అన్ని రంగాలలో హక్కులు కల్పించే విధంగా ఆర్టికల్ నిర్మించే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ డివిజన్ నాయకులు రాజేందర్,మాజీ సర్పంచ్లు ఎముక జంగయ్య, మ్యాకల శ్రీనివాసులు , గోపాల్, రాజేందర్ గౌడ్, తిరుపతయ్య, కానుగుల బుచ్చయ్య,రేపాని శ్రీను,దారముని గణేష్, శివకుమార్, డివిజన్ నాయకులు,వివిధ గ్రామాల బీసీ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## యూ-డైస్‌లో ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలి : ఎంఈఓ



**మల్దకల్ నవంబర్ 10 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారంమండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్,కేజీబీవీ పాఠశాలల జూనియర్ కళాశాలల,ప్రధానోపాధ్యాయులకు,ప్రిన్సిపాల్ లకు యుడైస్ పాఠశాల యొక్క ప్రొఫైల్ అండ్ ఫెసిలిటీస్ స్టూడెంట్ మాడ్యూల్ పైన మండల విద్యాధికారి జి.సురేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు యూ డైస్ నందు ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి చెందిన ఏపీవో శ్రీనివాసులు యూ డైస్ వివరాలను నమోదు చేసే అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖా అధికారి జి.సురేష్ తో పాటు,అమరవాయి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్,జి హెచ్ యం ఓబులేసు, వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు,ఎంఆర్సి సిబ్బంది విజయ్, వెంకటేష్, సీఆర్పి పరమన్న పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

**మానవపాడు, నవంబర్ 10 (జనం సాక్షి)**

విద్యార్థుల్లో క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ఎంఈఓ శివప్రసాద్ అన్నారు. సోమవారం అలంపూర్ చౌరస్తాలోని, ప్రయాగ్ స్కూల్ ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం 13 పాఠశాలల నుంచి విద్యార్థులు 21 జట్లు గా పాల్గొన్నారు. సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ...విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యాలు పెంపొందించడం వల్ల వారిలో శారీరక దృఢత్వం ,క్రమశిక్షణ మరియు అంతర్ పాఠశాలల స్నేహాన్ని ప్రోత్సహించడానికి ఒక వేదికగా ఈ క్రీడలు ఉపయోగప డతాయని అన్నారు. గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, ప్రయాగ్ స్కూల్ యాజమాన్యం సుష్మ, మాధవి, తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు అన్ని రకాల రక్త పరీక్షలు చెయ్యాలి

**- సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 10 (జనం సాక్షి)**

గద్వాల జిల్లాలో ఉన్న బాలికలకు మహిళలకు అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు. నూతన డిఎంహెచ్ఓగా పదవి బాధ్య తలు స్వీకరించిన. డాక్టర్ జే. సంధ్య కిరణ్ మై నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ కూలీ పనులు చేసు కునే మహిళలు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధవహి స్తున్నారని వారికి సరియైన అవగాహన కల్పిం చడం, అన్ని రకాల రక్త పరీక్షలు చేయడం ద్వారా షుగర్. బీపీ,క్యాన్సర్ గనేరియా వంటి వ్యాధు లను నిర్ధారించాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కోట్ల మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి అండగా స్నేహితులు



**మానవపాడు, నవంబర్ 10 (జనం సాక్షి)**

వారంతా చిన్నప్పుడు ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారు. సహచర మిత్రులకు కష్టసుఖాల్లో పేదోడు వాదోడుగా ఉండేందుకు అందరూ ఏకమ య్యారు. వాళ్లు చదువుకున్న బ్యాచ్‌లో ఎవరికైనా ఆపద వస్తే ఆ కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకున్నారు. ఇలా ఉండవెల్లి మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో 2006- 2007 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ముందుకు సాగారు. ఇటీవల ఆ బ్యాచ్‌లో ఉన్న రాజు అలియాస్ చింటూ అకాల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సహచర మిత్రులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అందరూ స్నేహితులు స్నేహితురాళ్లు తల కొద్ది చొప్పునచేయి చేయి కలిపి రూ.36,101 రూపాయలను జమ చేసి అట్టి ఆర్థిక సహాయాన్ని వాళ్లకు విద్యను అందించిన గురువు శ్రీలక్ష్మి మేడం సమక్షంలో, రాజు భార్యకు అందజేశారు. సోమవారం ఆ కుటు ంబానికి సోమవారం అంద జేశారు. ఇలా ఎవరైనా ఆకస్మికంగా మరణిస్తే మా బ్యాచ్ స్నేహితులు ఎల్లపుడు వారి కుటుం బానికి అండగా ఉంటామని స్నేహితులు అన్నారు. వాళ్ళ కుటుంబాన్ని అన్ని విధాలుగా అ భగవంత ుడు చల్లగా ఉండాలని స్నేహితులు కోరుకున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

డాక్టర్ సోలపోగుల స్వాములు







**కల్వకుర్తి నవంబర్ 10(జనం సాక్షి)**

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో అస్మిత ప్రోగ్రాం లో భాగంగా సోమవారం ఉదయము అథ్లెటిక్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ కొరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఖైలో ఇండియా మరియు భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోల పోగుల స్వాములు జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. భారత ప్రభుత్వము భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వచ్చే విశ్వ క్రీడలకు ఆదిత్య మీస్తున్న నేపథ్యంలో ఈ బాలికల యొక్క నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారతదేశం భవిష్యత్తులో నిర్వహించే 2036లో విశ్వ క్రీడలను దృష్టిలో ఉంచుకొని 14సంవత్సరాలలోపు బాలికలకు 16 సంవత్సరాల లోపు బాలికలకు నైపుణ్యాలను వెలికి తీయడానికి పరుగు పోటీలు దూరం ఎత్తు దుంకే పోటీలు, విసరడం పోటీలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం పర్యవేశకులుగా బానోతు రవీందర్ వ్యవరించారు. ఈ కార్యక్రమంలో తేజ,హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి అంజయ్య, ప్రభుత్వ పాఠశాల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రసాదు,బాలయ్య, స్వేరోస్ నాయకులు భీమయ్య, టిఆర్ఎస్ నాయకులు,చంద్రశేఖర్,మల్లేష్, హరికుమార్,బీసీ రాష్ట్ర నాయకులు మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ముత్యం యాదవ్,మల్లేష్ వ్యాయామ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు క్రీడాకారులు మొదలైన వాళ్లు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు

లక్దారం గ్రామ ప్రజల ఆవేదన - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ వినతి



**సంగారెడ్డి టౌన్ నవంబర్10 (జనం సాక్షి)**

లక్దారం గ్రామం ప్రధాన రోడ్డు సమస్యను పరిష్కరించి ఇబ్బందుల నుండి కాపాడాలని లగ్గారం గ్రామ ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్దారం గ్రామానికి వెళ్లే ప్రధాన దారి తీవ్రంగా అధ్వానంగా మారిందని రోడ్డుపై వెళ్లాలంటే ప్రజలు తీవ్రంగా ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని లక్దారం గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు విన్నవించామని అన్నారు. లక్దారం ప్రధాన దారి వీధిగా అక్కడ ఉన్న చుట్టుపక్కల కంకర క్వారీస్ ఉండడం వలన రోడ్డుకు వందల సంఖ్యలో టిప్పర్ లారీలు తిరగడంతో పూర్తిగా రోడ్డు అద్వానంగా మారాయన్నారు. దుమ్ము ధూళితో వెళ్లాలంటేనే తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని, గ్రామం నుండి ప్రధాన రహదారి 65 కి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుందన అన్నారు. రోడ్డు వేయిం చాలని అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐఐటి హైదరాబాద్ ముందు కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 10 (జనం సాక్షి)**

సమయానికి వేతనాలు ఇవ్వడం లేదని ఐఐటి హైదరాబాద్, కాంట్రాక్టు కార్మికులు ఐఐటి ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమం వద్దకు చేరుకొని పోలీసులు ధర్నాను విరమింప చేశారు యజమాన్యంతో చర్చించి కాంట్రాక్టు కార్మికుల అకౌంట్లో జీతాలను జమ చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు పదవ తేదీ వచ్చిన కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటివరకు జీతాలు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు కార్మికులు 500 పైగా కార్మికులు ధర్నా నిర్వహించామని అన్నారు ప్రతి నెల 15 నుండి 20 తేదీల వరకు జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు సమయానికి వేయాలని యాజమాన్యంను కాంట్రాక్ట్ సిబ్బంది అడిగితే వాళ్లకు వార్నింగ్ లెటర్లు, షోకాజ్ నోటీసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. కాంటాక్ట్‌లో అటెండర్‌గా పనిచేస్తున్న వాళ్లకి వేరే పని చెప్పడం, హౌస్ కీపింగ్ లో పనిచేస్తున్న వారికి గార్డెన్ పనులు ఇంక వేరే వేరే పనులు చేపిస్తున్న రని వారు తెలిపారు. ఐఐటీలో భూములు కోల్పోయిన కంది చిమ్నపూర్ మామిడిపల్లి ఫసల్వాది గ్రామాలకు చెందిన వారిని కాకుండా వేరే ప్రాంతాల వాళ్లను ఇందులో ఉద్యోగాలకు తీసుకొని, భూములు కోల్పోయిన వాళ్లను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డిఎస్పి యాజమాన్యంతో కార్మికులతో చర్చలు జరపగా వెంటనే కార్మికుల జీతాలు వారి అకౌంట్లోకి . జమ చేశారు. ఈ కార్యక్రమంలో పల్పనూరు శేఖర్, కుమ్మరి గోపి, కాజా పాషా, మహబూబ్,భాస్కర్, సత్యనారాయణ,దామోదర్, సంజీవ్, మల్లేష్, వెంకట్ యాదవ్, రవి, శీను, రాజు, శ్రీకాంత్ ఇంకా కార్మికులు పాల్గొన్నారు.



## లక్ష్మీ రామ్ రెడ్డి ట్రస్ట్ సేవలు విస్తృతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**తూప్రాన్ నవంబర్ 10 (జనం సాక్షి):**

పేద విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన మైపాల్ రెడ్డి సేవలు మరింత విస్తృతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. రాష్ట్ర సర్పంచ్ లఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తల్లిదండ్రులైన లక్ష్మీ రాంరెడ్డి ట్రస్ట్ పేరున చిట్కుల మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలము జీడిపల్లి పాఠశాలలో విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేఖ మల్లేష్ నాగేష్ శశిభూషణ్ రెడ్డి మైనార్టీ నాయకులు జావేద్ పాషా రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం



**రేవల్లి, నవంబరు 10 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పావని కబడ్డీలో ప్రతిభ చూపి జిల్లా స్థాయి జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామంలోని చైతన్య యువజన సంఘం అధ్యక్షులు టి. భాస్కర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు విద్యార్థికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు భాస్కర్, మాజీ అధ్యక్షులు ఫాజిల్ శాలువాతో సన్మానించారు. చదువుతోపాటు, ఆటలలో కూడా ప్రతిభ చూపాలని గ్రామ పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైతన్య యోజన సంఘం అధ్యక్షులు టి. భాస్కర్, మాజీ అధ్యక్షుడు ఫాజిల్, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తాహసిల్దార్ శ్రీనివాస్

**కృష్ణ, నవంబర్ 10 (జనం సాక్షి):**

మండలం గుడేబల్లూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తాహసిల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. ముడుమల్ కు వెళ్లే దారిలో ఉన్న కేంద్రాల్లో 6 మంది రైతుల దగ్గర మొత్తం 973 క్వింటల్ వరి ధాన్యం కొనుగోలు చేశారని. 167 జాతీయ రహదారి పక్కనే ఉన్న వరి ధాన్యం సెంటర్లో 124 క్వింటాల్ వరి ధాన్యం రైతుల దగ్గర కోన్నరని అని తెలిపారు. 16%, 17% తేమ ఉన్న ధాన్యం కొన్నారని తెలిపారు. అనంతరం ఈ వరి ధాన్యాన్ని హిందూపూర్ శివారు లో ఉన్న సూరేశ్వర, వసుధా, మిల్లుకు, పంపారని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొను గోలు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం, వేయించి లారీలను, లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని తెలిపారు. అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు, సమరకూర్చాలని తహసిల్దార్ ఆదేశించారు.



# ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

రైతుల పంటలు దెబ్బ తినడం, ఇతర అంశాలపై సోమవారం హైదరాబాద్ సచివాలయం నుంచి మంత్రు లు తుమ్మల నాగేశ్వరరావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పలు శాఖల ఉన్నతాధికారులు అన్ని జిల్లాల కలెక్టర్లతో, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 8,452 ధాన్యం కొనుగోలు కేంద్రాలకుగాను ఇప్పటికే 6,838 ప్రారంభించగా, మిగిలిన కేంద్రాలు కూడా త్వరలోనే ప్రారంభించాలని ఆదేశించారు. ఆయా పిపిసిల వద్ద గత ఏడాది వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ధాన్యం నిలువ చేసేందుకు గోదాముల కొరత లేకుండా అదనపు ఏర్పాట్లు చేసుకోవాల న్నారు. వాతా వరణ శాఖ అధికారుల అంచనా ప్రకారం నవంబర్ 20వ తేదీన సైక్లోన్ ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం తడిసిపోకుండా మందస్తు ఏర్పాట్లు చేసు కోవాలన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్స్,గన్ని సంచులు, తదితర కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవా లని సూచించారు. ఆన్లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టంతో ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అకాల వర్షాలతో చాలా జిల్లాల్లో తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పత్తి తేమ శాతం, స్లాట్ బుకింగ్ నిబంధనలతో కాటన్ రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నందున విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. సిసిఐ నిబంధనల ప్రకారం ప్రస్తుతం పత్తి కొను గోలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ పత్తి స్లాట్ బుకింగ్ ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, కొనుగోలు విధానంలో మొదట రోజుకు ఒక ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేస్తుండగా, ప్రస్తుతం ఏడు క్వింటాల్కు తగ్గించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే జిల్లాలో రెండు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, మరొక కేంద్రం కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మానవ-పాడు మండలము కలుకుంట్ల, క్యాతూర్ వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అలంపూర్, ఐజ, కలుగొట్ల లో కూడా త్వరలో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు,పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల,జిల్లా ఇన్చార్జి వ్యవసాయ అధికారి జగ్గు నాయక్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్,జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ ఏపిడి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**నాగలిగిద్ద నవంబర్ 10 (జనం సాక్షి) :** నాగలిగిద్ద మండలం పాతు నాయక్ తండ(ఎనక్ పల్లి) గ్రామానికి చెందిన మేఘ రాజుకి ఆసుపత్రి వైద్య ఖర్చులకు మంజూరు అయిన రూ.70 వేల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసిని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్‌లు చన్ బసప్ప, జైపాల్ రెడ్డి,రవీందర్ నాయక్ మాజీ ఉప సర్పంచ్ లు లక్ష్మణ్ నాయక్, అడివప్ప, నాయకులు చింటూ నరేష్,శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## పర్యాటక కేంద్రంగా కొంటూరు చెరువు

సిసనల్ చెరువులలో (148.10) లక్షల 35-40 ఎమ్ ఎమ్ సైజు గల చేపపిల్లలు విడుదల చేయబడునన్నారు. అదేవిదము గా జిల్లాలోని (1728) చెరువు లు కుంటలు, పోచారం, హల్దీవాగు ప్రాజెక్టులలో రూ.(488.75) లక్షల విలువగల (550.88) లక్షల చేపపిల్లలు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. (82) పెరినియల్ చెరువులలో (132.43) లక్షల 80-100 ఎం ఎం సైజు గల చేపపిల్లలు, (1646) సిసనల్ చెరువుల లో (418.45) లక్షల 35-40 ఎం ఎం సైజు గల చేపపిల్లలు విడుదల చేయను న్నట్లు తెలిపారు. జిల్లాలోని (309) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (16,820) సభ్యులకు జీవనోపాది కలుగుట వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడ తాయన్నారు. మెదక్ శాసన సభ నియోజక వర్గ పరిధిలోని (98) మత్స్య పారిశ్రామిక సహకార సంఘములలో గల (6762) సభ్యులకు జీవనోపాధి కలుగుట వలన ఎంతో సంతోషిస్తున్నామన్నారు. జిల్లా ప్రజలకు తాజా చేపల మాంసము పుష్కలముగా లభి స్తుందని పేర్కొన్నారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకో వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎం రామకృష్ణ, అధ్యక్షులు ఎల్ల బోయిన ప్రశాంత్, డైరెక్టర్ జి దేవేందర్, జి అంజయ్య, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కేశవర్ధన్ ఎంపిక

**మల్లకల్ నవంబర్ 10 (జనంసాక్షి)** టీ-శాట్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సోమవారం జిల్లా స్థాయి పోటీల్లో వక్తృత్వ విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు కేశవర్ధన్ ఎంపికయ్యారు. అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి జ్ఞాపిక ప్రశంసాపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో టీ షర్ట్ లైవ్‌లో ఈనెల12,13 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, అమ్మా ఆదర్శ పాఠశాల చైర్మన్ మరియమ్మ,ఉపాధ్యాయులు విష్ణు, అక్షితుడు, అనితా, ధనుంజయ,సుమలత,ఋషి రాజు,రవి,సరిత,ఆనంద్, అరుణ,వీరన్న, తల్లిదండ్రులు రామాంజనేయులు అభినందించారు.




## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 10 9జనం సాక్షి):** సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 75 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందులో భూ భారతి 34,పెన్షన్14 ,ఇందిరమ్మ ఇండ్లు 5, ఇతర 26 దరఖాస్తులు వచ్చాయన్నారు. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 75 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం



సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిఆర్ఓ భుజంగరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామికి సకృత రుద్రాభిషేకం




**శివ్వంపేట నవంబర్ 10 జనంసాక్షి :** శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్క గ్రామ శివారులోని పురాతనమైన శివాలయానికి కార్తీకమాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని జంట నగరాల తోపాటు ఉమ్మడి జిల్లా పరిధి లోని జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సమేత సంగమేశ్వరుడని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి, గౌరీ పూజ జరిపిన తర్వాత శివుడికి సకృత రుద్రాభిషేకం వేద మంత్రోర్చరనాల మధ్యన వైభవంగా నిర్వహించారు. అతర్వాత పసుపు, కుంకుమ గంధ, భస్మ, పంచ -మృతాలు, పుష్పాలు, బిల్వదళలతో అభిషేకాలు జరిపి, పంచాముఖ రుద్ర స్వరూపాన్ని తీర్చిదిద్దారు. ఆ తదుపరి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు దీపాలు వెలిగించి, పెద్ద ఎత్తున దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. చివరగా ప్రధాన ఆలయంలో మంగళహారతి, మంత్ర పుష్పం లను పాటించి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు గోలీపల్లి కవిత హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, కార్తీక్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, దాండ్ల కృష్ణతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సిఆర్ఆర్ నిదులతో బిటి రోడ్ల మరమ్మతులు

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**చిలప్ చేడ్,10నవంబర్ జనంసాక్షి :** సి ఆర్ ఆర్ నిధులతో నర్సాపూర్ మెదక్ పీడబ్ల్యుడి రోడ్డు నుండి మండలంలోని చిట్కూల్ పిడబ్ల్యుడి రోడ్డు శిలాంపల్లి గ్రామానికి సంబంధించిన పిడబ్ల్యుడి రోడ్డు సి ఆర్ ఆర్ గ్రాంట్ ద్వారా రూ. 1,40 లక్షల రూపాయ లతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు నర్సా పూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి అన్నారు. అదేవిధంగా మండలంలోని గంగారం గేటు నుండి ఫైజాబాద్ గేట్ వరకు 8.50 కిలోమీటర్ల బీటీ రోడ్డు,శిలాంపల్లి జెడ్పి రోడ్డు గౌతాపూర్ బీటీ రోడ్డు వయా సోమక్కపేట 4.50 కిలోమీటర్లు, జగ్గంపేట నుండి వయా కొత్తపల్లి చిట్కుల్ ఎక్స్ రోడ్ వరకు 4.50 కిలోమీటర్ల బీటీ రోడ్డు సి ఆర్ ఆర్ గ్రాంట్ ద్వారా రోడ్లు మంజూరు కావడం జరిగింది కాగా ఇట్టి రోడ్ల మరమ్మత్తులు జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని ఈ రోడ్ల మరమ్మతుల ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు



తీరుతాయని ప్రజల కోసం పనిచేసే తత్వమాదని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మునుముందు కృషి చేస్తామని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, పార్టీ నాయకులు లక్ష్మణ్, సంఘ గౌడ్, దుర్గారెడ్డి, నరసింహారెడ్డి,జగన్మోహన్ రెడ్డి,ఎం సి విట్టల్, గోపాల్ రెడ్డి, సయ్యద్ హుస్సేన్,షఫీ, గోపాల్ రావు,శ్రీకాంత్ రెడ్డి, వీరస్వామి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ పాటలు పదాలు శాశ్వతం

- సామాజిక కార్యకర్త కె. శ్రీనివాసాచారి

**తూప్రాన్ నవంబర్ 10( జనం సాక్షి):** తెలంగాణ మట్టిలో పుట్టి, తన మాటతో మట్టి మనిషిని పలవరించిన ఆ గొప్ప మనిషి అందెశ్రీ ఇక లేరన్న వార్త హృదయాన్ని కలచి వేస్తోంది. ఆయన చనిపోవడం యావత్ తెలంగాణకు విచారకరం. అందెశ్రీ అనగానే మనకు గుర్తొచ్చేది ఒక హృదయమున్న కవి, సామాజిక చైతన్యానికి శబ్దరూపం ఇచ్చిన గాయకుడు, తెలంగాణ ఉనికిని పాటలలో పునరుద్ధరించిన ప్రేరక శక్తి.

తెలంగాణ ఉద్యమం యొక్క మానసిక మర్మాన్ని, మనసుని కదిలించే శబ్దాలను అందించిన ఆ మానవవాది కవి మనమధ్య లేకపోవడం తెలుగు ప్రపంచానికి తిరిగిరాని లోటు."మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడు" అంటూ మనిషి విలువ తగ్గిపోతున్న సమాజానికి అద్దం పట్టిన ఆ పాదం కేవలం పాట కాదు ? అది మన సమకాలీన మనుగడకు అక్షర ఘోష. ఆయన కవిత్వం తెలంగాణ ధూళిలో పుడమి సువాసనను నింపింది, దోపిడీకి గురైన తెలంగాణ ముక్కు సూటితనాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది.

**తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాత్ర:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఒక రాజకీయ గమనమే కాదు, ఒక సాంస్కృతిక పునరుద్ధానం కూడా. అందెశ్రీ ఆ సాంస్కృతిక పునరుద్ధానానికి శబ్దస్వరూపం. ఆయన పాటలు వేదికలపై మాత్రమే కాకుండా, వీధుల్లో, గుడిసెల్లో, విద్యార్థి ర్యాలీల్లో, రైతు దళాల్లో, ప్రతి గుండెలో



పులకరింపును నింపాయి. తెలంగాణ మట్టి మనిషికి విశ్వాసం కలిగించారాయన". ఉద్యమం ఎంత కఠినమైన దశలోనైనా, అందెశ్రీ పాట ఒక బలమే అయింది.

ఆయన రాసిన పదాలు కేవలం భావోద్వేగాలు కాదు, అవి చరిత్ర మలిచిన గీతాలు. ఆయన ప్రతీ పాటలో మనిషి మానవత్వం కోల్పోతున్న తీరే కనబడుతుంది. పాటలోని ప్రతి పాదం మనిషి విలువల నాశనాన్ని ప్రశ్నిస్తుంది.

**మానవతా విలువలకు మద్దతు ఇచ్చిన కవి:** అందెశ్రీ ఎప్పుడూ పక్షపాతం లేని మానవవాది. ఆయనకు వర్గం, కులం, మతం అనే గీతలు లేకుండా మానవత్వమే ప్రధానమైంది. సమాజంలో సత్యం, న్యాయం, ప్రేమ, సమానత్వం అనే విలువలు నిలవాలంటే మనిషి తనలోని మనిషిని మేల్కొల్పాలని ఆయన పదాలు నేర్పించాయి. ఆయన రాసిన ప్రతీ పాటలో మనిషి కేంద్రబిందువుగా నిలుస్తాడు. బాధలో ఉన్నా, పోరాడుతున్నా, ఆశతో ఉన్నా. అందుకే ఆయన పదాలకు ఎప్పటికీ మరణం లేదు. తెలంగాణ భూమి, భాష, బతుకుబండి ఇవన్నీ ఆయన కవిత్వంలో కలిసిపోయి ఒక సజీవ చరిత్రగా మారాయి. కవిత్వం అంటే మానవతా విలువల పునరుత్పత్తి అనే భావనను అందెశ్రీ మనకు అందించారు.

**అందెశ్రీ వ్యక్తిత్వం:** ఆయన మాటల్లో కరుకుదనం, ఆలోచనల్లో మృదుత్వం ఉంటుంది. ఏ విషయం పైన అయినా ఆయన స్పష్టతతో మాట్లాడేవారు. రాజకీయాలకు అతీతంగా ఉంటూనే ఆయన రాజకీయాన్ని ప్రభావితం చేశారు. తెలంగాణ లో లోకగీతాల సంప్రదాయాన్ని ఆధునిక భావవ్యక్తీకరణతో కలిపి, ఆయన పాటలకు ఆత్మ ఇచ్చారు.

కవి అందెశ్రీ కేవలం తెలంగాణ కవి మాత్రమే కాదు, ఆయన ఆలోచనలు మానవతా ప్రపంచానికి సంబంధించినవి. సమాజంలో మనిషి క్రమంగా యంత్రంలా మారిపోతున్న సందర్భంలో, ఆయన పాట మనిషిని మళ్ళీ మనిషిగా గుర్తు చేసింది. ఆయనది మానవవాద కవిత్వ సారము. అది ఒక ఆర్తి, ఒక హెచ్చరిక, ఒక ఆవేశం. మన విలువలు కరిగిపోతున్నాయనే ఆయన ఆందోళన. మనిషి తనలోని మనసుని కోల్పోయి కుల మనిషిగా, మత మనిషిగా, పార్టీ మనిషిగా మారాడని బాధపడ్డారు.

**స్మృతిగా, స్ఫూర్తిగా అందెశ్రీ :** అందెశ్రీ చనిపోయినా ఆయన మాటలు చావవు. ఆయన కవిత్వం తెలంగాణ గుండె చప్పుడు లాంటిది. తన కవిత్వంతో మనసుని కదిలించిన, మానవత్వాన్ని మేల్కొల్పిన, తెలంగాణ స్ఫూర్తిని నిలబెట్టిన ఆ మనీషి మన మధ్య నుండి వెళ్లిపోయారు. కానీ ఆయన సృష్టించిన పదాలు, పాటలు మనలో శాశ్వతంగా ఉండిపోతాయి. ఆయనకు నివాళి.

## ఆలయ చైర్మన్‌కు ఘన సన్మానం

**మల్దకల్ నవంబర్10 (జనంసాక్షి) :** మల్దకల్ ఆదిశిలా క్షేత్రంలో శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు గత జూన్ నెలలో అమెరికా వెళ్లి స్వదేశానికి రాగా సోమవారం ప్రహ్లాద రావుకు దేవాలయంలో స్వీట్లు ఇచ్చి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లోతాటికుంట మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, జర్నలిస్టులువీరయ్య, అశోక్, శ్రీనివాసులు, ఆరిగిద్ద రాముడు,వీరారెడ్డి, దేవాలయ సిబ్బంది శీను, చక్రి,ఉరుకుందు,కృష్ణ తో పాటు అభిమానులు పూజారులు ఘనంగా స్వాగతం పలికారు.



# కబ్జాకు గురైన భూమికోసం
# మహిళ న్యాయంకోసం రాజీలేని పోరాటం

ఆక్రమణదారుల నుండి తనభూమి తమకు దక్కేలా చూడాలని కీ..శే జైపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బాధితురాలు

**వెల్దండ్ నవంబర్ 10 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం విఠాయిపల్లికి చెందిన హైమావతి పొలం కబ్జా జరిగిందని భూపోరాటం చేస్తున్నారు. సుమారు 5వందల మంది మద్దతుతో కొత్త దగ్గర దివంగత కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగింది. హైమావతి భర్త వీరేశం 2006లో వెల్దండ మండలం కుప్పగండ్లలో 10 ఎకరాల 6 గుంటల భూమిని కొన్నారు. వీరేశం ఉన్న ప్పుడు భూమిపై సాగు చేయడం జరిగింది. 2020లో వీరేశం శబరిమలలో స్ట్రోక్ తో చనిపోయాడు ఆతర్వాత కొన్నాళ్ళకు తమ భూమి కుప్పగండ్ల రైతులు తమకు హద్దులు చూపించారని, అదేగ్రామానికి చెంది న కొందరు తమ భూమిపై కన్నేసి నాకు భర్త లేనందున నేను ఏమిచేయలేనని ధీమాతో తమభూమి కబ్జా చేస్తున్నారని తన భర్తకు రాజకీయ గురువు అయిన దివంగత నేత జైపాల్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అంద జేసి, ఆక్రమణ కోసం ప్రయత్నం చేస్తున్న వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమభూమి తమకు దక్కేలా చూడాలని బాధితురాలు హైమావతి కోరుతున్నారు. వెల్దండ మండలం కుప్పగండ్లలో ఉన్న 10ఎకరాల 6 గుంటలకు సంబంధించిన భూపత్రాలు తమ వద్ద ఉన్నప్పటికీ అక్రమార్కులు తమ భూమిని కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. హైమావతికి జరుగుతున్న అన్యాయానికి స్పందించిన నాయకులు న్యాయం జరిగేవరకు ఆమెవెంటే ఉండి అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పోరాటం చేస్తామంటున్నారు.



## సీడ్ సర్టిఫైయింగ్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలి

- సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మోహన్ రావు

**గద్వాల నవంబర్ 10 జనంసాక్షి**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ పరిసరాలలో రైతు బజారు ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మోహన్ రావు జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మోహన్ రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 40 వేల ఎకరాలలో రైతులు పత్తిని సాగు చేశారని,నడిగడ్డ ప్రాంత రైతులు దళారుల వ్యవస్థలో మోసపోకుండా సీడ్ సర్టిఫైయింగ్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలన్నారు. కూరగాయల మార్కెట్లో షాపులు ఖాళీగా ఉన్నాయని వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు.



## ముమ్మరంగా గాలికుంటు వ్యాధి టీకాలు



**వెల్దండ నవంబర్ 10 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలో ని బర్కత్ పల్లి, బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంక మోనికుంట గ్రామంలో సోమవారం పశు వైద్య డాక్టర్ శ్యాంసుందర్ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఈనెల 14 వరకు కొనసాగు తాయని ప్రతి ఒక రైతులు తప్పనిసరిగా తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాల మిత్రలు మొగులయ్య, సాయిబాబా, బాలు, విజేందర్, రైతులు వెంకటయ్య, ప్రకాష్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమావేశం

**రేవల్లి, నవంబర్ 10 (జనంసాక్షి)**

గోపాల్ పేట్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం గోపాల్ పేట మండల ఎంఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు కవి, రచయిత అందెశ్రీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నత పాఠశాలలో లిప్ కార్యక్రమాలు అమలయ్యేటట్లు చూడాల న్నారు. విద్యార్థులకు మారుతున్న కాలానికి అనుగుణంగా వినూత్న పద్ధతిలో విద్యార్థులకు బోధించాలన్నారు. పాఠశాల స్థాయిలో వివిధ కార్యక్ర మాలలో భాగంగా యుడైస్ లో పాఠశాలకు సంబంధించిన భౌతిక వనరులు అన్ని నమోదు చేయాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యా యులకు రోజువారి ఫేస్ రికగ్నైజేషన్ సిస్టంలో హాజరు నమోదు చేయాలన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరూ అంకితభావ ంతో పనిచేసి జిల్లాలోని గోపాల్ పేట్ మండలాన్ని ముందు వరసలో ఉండే విధంగా విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సమావేశ అనంతరం మాజీ ఎంఈఓ ప్రభాకర్ కు, నూతన ఎంఈఓ చంద్రశేఖర్ కు ప్రధానోపాధ్యాయులందరు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగస్వామి, వేణా చారి, గురుకుల ప్రిన్సిపల్ ఆరోగ్యం, భాస్కర్ నాయక్, ఈశ్వర చారి, సిఆర్పిలు చంద్రశేఖర్, అమృత, ఎమ్మార్సీ సిబ్బంది మోహన్, శ్రీనాథ్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# సామాజిక సేవాలో మాజీ కౌన్సిలర్ మహేష్

## రక్తదాన శిబిరాల నిర్వహణ - యువ నాయకుడు మహేష్‌కు ప్రత్యేక గుర్తింపు

**నారాయణపేట నవంబర్ 10 (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలో 9వ వార్డు మాజీ కౌన్సిలర్ ,అంబేద్కర్ జిల్లా జాతర కమిటీ అధ్యక్షులు యు మహేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.యువ నాయకుడు మహేష్ జన్మదినం వచ్చిందంటే చాలు మహేష్ యువసేన ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు ఉంటాయని అనుకోవాలి. ఆపదలో ఉన్న వారికి సహాయం,పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తారు. ప్రతి సంవత్సరం మిత్రులు,అభిమానులు కలిసి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహి స్తారు. ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు,భోజనం పంపిణీ చేస్తారు.మహేష్ జన్మదినం సందర్భంగా జిల్లాలోని పలు గ్రామాలలో, పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం యాద్గీర్ జిల్లా,ఫుట్బాక్, గుర్మత్కల్ తదితర గ్రామాల నుంచి యువకులు అభిమానులు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అభిమానులు, మిత్రుల మధ్య సేవ కార్యక్రమం లో యువ మహేష్ పాల్గొని నిర్వహి స్తారు. అలాగే ఈ సంవత్సరం కూడా మహేష్ 4 అంగ న్వాడీ స్కూల్‌లో చిన్న పిల్లలకు పలకలు,బుక్స్, చాక్లేట్,ప్లేట్స్, గ్లాస్‌లు పంపిణీ చేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు,బ్రెడ్, అన్నదానం అందించారు.



యువకులు అందరూ ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో బ్లడ్ డొనేషన్ కార్యక్రమన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. అలాగే నారాయణ పేట లోని వివిధ గ్రామాలలో మహేష్ జన్మదినని పురస్కరించుకొని గ్రామాలలో స్టేజ్ వేసి చిన్నపిల్లలకు బహుమతులను ప్రదానం చేశారు. నారాయణ పేట జిల్లా లోని వివిధ గ్రామాల నుండి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. కర్ణాటక నుండి కూడా మహేష్ ఆత్మీయులు ఫ్రెండ్స్,అభిమానులు పెద్ద ఎత్తున నారాయపేటకు వచ్చి పెద్ద పులమలతో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రం లోని వివిధ వార్డుల యువకులు,చుట్టు పక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున జనాలు వచ్చి యు.మహేష్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తన రాజకీయ ప్రస్థానం లో కూడా ఇలాగే దూసుకుపోవాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అభిమానులు ఆశిస్తున్నారు.







## ఆరగిద్ద ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

**గట్టు,నవంబర్ 10 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పరిధిలోని ఆరగిద్ద ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎంపీడీవో చెన్నయ్య సందర్శించారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని, ఏజెన్సీ వారికి చెప్పడం జరిగింది, తర్వాత పాఠశాల పిల్లలందరితో మధ్యాహ్నం భోజనాన్ని భుజించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ వదన్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**- తహసీల్దార్ శ్రీనివాస్**

**కృష్ణ, నవంబర్ 10 (జనం సాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశించారు.కృష్ణ మండల గుడేబల్లూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్ సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. అన్నం వండిన తీరు బాగుంది,బియ్యం భద్రత సంతృప్తి కారంగా ఉందనీ అన్నారు. వంటశాలను పరిశీలించి, , తాజాగా ఉన్న కూరగాయలు, వంట చేయడం, బియ్యం, నూనెల పరిమాణం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు.మేను ప్రకారం భోజనం చెయలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా సాగించేందుకు సిబ్బందికి స్పష్టమైన సూచనలు అందించారు. జిపిఓ ఆంజనేయులు, అర్జున్ ఫిజికల్ సైన్స్ ఉపాద్యాయులు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, భాగ్యమ్మ,, వంట కార్మికులు పార్వతమ్మ, రూప, కవిత, రేణుక, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి



**- జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎం గోవిందరాజు**

**నారాయణపేట నవంబర్ 10 (జనం సాక్షి):**
బాల్య దశ నుండి విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధిం చేటట్టుగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవింద రాజులు విద్యా ర్థులకు సూచించారు. పీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నారాయణపేటలో పాఠశా లలో టీ శాట్, టీఎస్ జిహెచ్ఎంఎ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులందరికీ వ్యాసరచన , ఉపన్యాసం క్విజ్ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రతిభా పాటవా పోటీ పరీక్షలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఈఓ విచ్చేసి విద్యార్థులలో అణగిమణిగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికితీయుటకు చక్కని అవకా శమని విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేందర్ జిల్లా మధ్యాహ్న భోజన పథకం ఇన్చార్జి యాదయ్య శెట్టి సెక్టోరల్ అధికారి నాగార్జున రెడ్డి డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్, టీఎస్ జిహెచ్ఎంసి జిల్లా అధ్యక్షులు నిజాముద్దీన్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయు లు, మండల విద్యాధికారులు బాలాజీ, కృష్ణారెడ్డి, అమీరుద్దీన్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు వెంకటయ్య గౌడ్,దత్తురావు, రిటైర్డ్ జిహెచ్ఎం జెట్టి రమేష్, వెంకట స్వామి, నరసింహ హైమావతి సూర్యచంద్ర, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్దకల్ ఎంపిఓగా షేక్ జాకీర్ హుస్సేన్

**మల్దకల్ నవంబర్ 10 (జనంసాక్షి)**
మల్దకల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతనంగా మండల ఎంపీఓగా షేక్ జాకీర్ హుస్సేన్ నియమితులయ్యారు. ఇటీవల గ్రూప్ 2 ఫలితాలు విడుదల కావడంతో మండలంలోని గత రెండు సంవత్సరాలు నుండి ఖాళీగా ఉన్న ఎంపీఓ పోస్టు భర్తీ చేశారు. ఎంపీడీవో ఆంజనేయ రెడ్డికి ఆర్డర్ కాపీని అందజేసి జాయినింగ్ అయ్యారు. తాత్కాలికంగా ఎంపిఓగా కే టి దొడ్డి మండలంలో పనిచేస్తున్న గ్రేడ్ వన్ పంచాయతి కార్యదర్శి రాజశేఖర్ ఇన్చార్జిగా ఎంపీఓగా పనిచేశారు. నూతనంగా ఎంపీఓ జాకీర్ హుస్సేన్ స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## పంటను దళారులకు అప్పగించొద్దు

కేంద్రాలను ఉపయోగించుకో వాలని అన్నారు. బోనస్‌కు కావలసిన పత్రా లు, కొత్త పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డ్ ఉండాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, తాళ్లపల్లి మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ హషం,లక్ష్మారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవనే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ముఖ్య లక్ష్యం

**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబు**




**కల్వకుర్తి నవంబర్ 10(జనం సాక్షి)**
సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో అగ్రభాగాన నిలిచే సామాజిక సంస్థ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు అన్నారు. ఆదివారం వనస్థలిపురం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహిం చిన డిస్టిక్ వి 102 ఏ రీజియన్ 2 శ్రీశైల భ్రమరాంబిక సేవ పురస్కార వైభవం సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. రీజియన్ పరిధి లోని వాసవి క్లబ్ల ద్వారా చేపట్టిన సామాజిక సేవలను అభినం దించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో సేవలను అందించడం గొప్ప విషయం అన్నారు. సేవలతోనే సార్ధకత లభిస్తుందని రమేష్ బాబు చెప్పారు. సామాజిక సేవ బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని తోటి వారికి సహాయం అందించే గుణంతో మెలగాలని రమేష్ బాబు కోరారు. వాసవి క్లబ్ ఐ ఈ సి ఆఫీసర్ విర దురయ్య మాట్లాడుతూ సేవలకు వన్నె తెచ్చేది వాసవి క్లబ్ లు మాత్రమే అన్నారు. వి 108 ఎలెక్ట్ గవర్నర్ కల్మీచర్ల రమేష్, 102ఏ గవర్నర్ అల్లాడి పరమేశ్, అబ్సర్వర్ నవీన్, కొత్త మాసు రమేష్ , ఉప్పల శ్రీనివాస్ రీజియన్ చైర్మన్ మద్ది శివ నాగేశ్వరరావు, సరస్వతి రీజియన్ పరిధిలోని వాసవి క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# గురువుల మార్గదర్శనంతో లక్ష్యాలను సాధించుకోవచ్చు

## జిల్లా ఉపాధి కల్పన అధికారిణి





**గద్వాల నడిగడ్డ, నవంబర్ 10 (జనం సాక్షి)**
విద్యార్థులు పట్టుదల, ప్రణాళిక, గురువుల మార్గదర్శనంతో చదువుకుంటే, తమ లక్ష్యాలను సాధించవచ్చని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డా. యం. ప్రియాంక అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జెడ్‌పీహెచ్‌ఎస్ జమ్మిచేడ్ పాఠశాలలో జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డా.యం. ప్రియాంక 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లా డుతూ జీవితంలో విజయాన్ని సాధించాలంటే పట్టుదల,క్రమశిక్షణ, సరైన ప్రణాళిక అనేవి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. 10వ తరగతి తర్వాత అందు బాటులో ఉన్న వివిధ కోర్సులు ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ తదితర అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్య ద్వారా తెలివితేటలు పెరుగుతాయని, సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. మధ్యలో చదువును ఆపివేస్తే అవగాహన లోపం, భయం పెరుగుతాయని అన్నారు. ప్రతి రోజు ప్రణాళికతో చదువుకోవడం,గురువుల మార్గదర్శకతతో పాటు స్వయంగా అధ్యయనం చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు. పట్టుదలనే ఆయుధంగా మార్చుకొని,ప్రతి రోజు బడికి హాజరై క్రమం తప్పకుండా చదువుకుంటే విజయం తప్పక మీదే అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లంబాడీలపై కుట్రలు అణిచివేయాలి

**- ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్**

**వెల్దండ నవంబర్ 10 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే కుట్రలపై కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి వారి నివాసంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఆదివాసీలు కేవలం 3 శాతమే ఉన్నారని , రిజర్వేషన్ల నుంచి లంబాడీలను తొలగిస్తే ఆదివాసీలకు మిగిలేది 3 శాతమేనని అన్నారు. అన్నదమ్ముల కలిసి జీవిస్తున్న ఆదివాసీల, గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి, తెగలను చిన్నం చేసేందుకు రాజకీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయని, గిరిజనుల మనోభావాలను దెబ్బతీసి వ్యక్తిగతంగా ప్రయోజనం పొందాలని కొంతమంది నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. లంబాడీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గిరిజనులను రిజర్వేషన్ల నుంచి తొలగిస్తే ప్రళయం సంభవింప చేస్తామని, హెచ్చరించారు. అనాదిగా వేల సంవత్సరాల నుండి అభివృద్ధికి దూరంగా, అణచివేయబడిన, అనగదొక్కబడిన గిరిజన జాతిని రిజర్వేషన్ల నుంచి తొలగించాల అనడం సమంజసం కాదని మండిపడ్డారు.



ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావతి శంకర్ నాయక్ తో పాటు పలువురు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వర్కర్స్ 9 నెలల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- ప్రగతిశీల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 10 (జనం సాక్షి)**
తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ టియుసిఐ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని సోమవారం పిజెపి క్యాంపు నుండి కలెక్టరేట్ వరకు దాదాపు 200 మంది మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించాలని కలెక్టర్ వినతి పత్రం అందజేసినట్లు ప్రగతిశీల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ జోగు లాంబ గద్వాల జిల్లాలో దాదాపు 9 నెలలుగా మెనూ బిల్లులు గుడ్డు బిల్లులు గౌరవ వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వీటి పరిష్కారం కోసం గతంలో అధికారులకు విన్నవించినప్పటికీ పరిష్క రించడంలో జాప్యం జరుగుతుందని, బిల్లుల చెల్లింపు జాప్యం వల్ల ఈ స్కీమును కొనసాగిం చలేకపోతున్నారనీ, అందు కనే నెలలు బిల్లులు చెల్లించాలని మెనూ బిల్లులు పెంచాలని గౌరవ వేతనాలు 10,000 రూపాయలు ఇవ్వాలని వంటగదిల నిర్మాణం చేయాలనీ, కార్మి కులకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగిందనీ జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణ,పాషా,ధనమ్మ, సరోజ, లక్మి పాల్గొన్నారు.






## ప్రాధాన్యత ఇస్తూ ఫిర్యాదులు పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 10 (జనం సాక్షి):**
నారాయణపేట కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 61 ఫిర్యాదులు



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 10 (జనం సాక్షి)**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు,అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కల్వరాల గ్రామ గ్రంథాలయ భవన నిర్మాణం పరిశీలన

**వీపనగండ్ల నవంబర్ 10 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామ గ్రంథాలయం నూతన భవన నిర్మాణాన్ని నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహతో జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి వెంకటయ్య,జిల్లా గ్రంథా లయ శాఖ కంప్యూటర్ ఆపరేటర్ తేజ కుమార్,శ్రీనివాసులు పరిశీలించారు. గ్రంథాలయం నిర్మాణం నెల రోజుల్లో పూర్తి అవుతుంది అని అన్నారు. గ్రంథాలయానికి కావలసిన పుస్తకాలు,ఫర్నిచర్ గురించి నాగర్ కర్నూల్ జిల్లా పర్యటక శాఖ కల్వరాల నరసింహ తో జిల్లా అధికారుల తో చర్చిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ గ్రంథాలయం శాఖ ఉద్యోగి కొంతం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలు మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చు

- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 10 (జనం సాక్షి):** ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నేరుగా స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి తెలియజేశారు. మొత్తం 11 ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి. చట్టబద్ధ మార్గంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. ప్రజల భద్రత, శాంతి కాపాడటం మరియు వారితో మరింత దగ్గరగా ఉండటం ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వేగవంతంగా పరిష్కరిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

## భూ కబ్జాదారులను కఠినంగా శిక్షించండి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్



**సంగారెడ్డి, నవంబర్ 10 (జనం సాక్షి) :** రెండు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ శివారులో భూమి కబ్జా అయిందని సమాచారంతో స్థానిక తహసీల్దార్‌తో కలిసి స్థానిక విలేకరులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేస్తున్న ఎమ్మార్వోతో పాటు విలేకరులపై దాడి చేసిన భూ కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. అమీనాపూర్‌లో ఈ మధ్య కాలంలో బుకబ్జా దారులు దొంగ డాకుమెంట్లు సృష్టించి ప్రభుత్వ స్థలాలు, ప్రైవేట్ స్థలాలు కబ్జా చేస్తున్నారన్నారు. దౌర్జన్యాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బుకబ్జాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. రెండ్రోజుల క్రితం అమీనాపూర్ తహసీల్దార్‌పై దాడి చేయడం పత్రిక విలేకరి ఇంటిపై దాడి చేసి కొట్టడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే బుకబ్జాదారులపై కఠినమైన కేసులు నమోదు చేసి జైల్లో ఉంచాలని డిమాండ్ చేశారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో భూ కబ్జాదారులను శిక్షించి వారి ఆస్తులు రికవరీ చేయాలనీ డిమాండ్ చేస్తూ సంగారెడ్డి ఎస్పీ, కలెక్టర్‌ను కలుస్తామని తెలిపారు.

## అందెశ్రీకి నివాళులర్పించిన నాయకులు

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 10 :** గాయకులు రచయిత అందెశ్రీ మరణం పట్ల చేర్యాల పట్టణంలో మాల మహానాడు రాష్ట్ర నాయకుడు బుట్టి సత్యనారాయణ, జానపద కళాకారుడు జర్నలిస్టు అంబటి అంజయ్య, సినీగేయ అభ్యుదయ కవి ఘనయాది, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేర్యాల మైనార్టీ నేత జహూరుద్దీన్, బీసీ విద్యార్థి నాయకుడు పంతం రాజేష్ ల ఆధ్వర్యంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందెశ్రీ గొప్ప అభ్యుదయ సినీ గేయ రచయిత కవి సామాజిక అభివృద్ధి మానవత విలువలు పెంచే రచనలు చేశారని ఆయన సేవలను కొనియాడారు.



## మద్దూరులో చిరుతపుల సంచారం



**మద్దూరు నవంబర్ 10 (జనం సాక్షి)** మద్దూర్ మండలం పేదిరిపాడ్ తండా పక్కనే ఉన్న గుట్టలో చిరుత పులులు సంచరిస్తున్నాయి. గత మూడు రోజుల నుంచి చిరుత పులులు సంచరిస్తున్నాయని తండావాసులు చెప్తున్నారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటున్న తాండవాసులు, చుట్టుపక్కల గ్రామస్తులు, ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించినా, స్పందించడం లేదంటూ తాండవాసులు వెల్లడించారు. దీనిపై ఫారెస్ట్ అధికారుల స్పందించి తగు చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామస్తులు తండావాసులు కోరుతున్నారు.

## లేబర్ ఆఫీసుల్లో దళారుల బెడద నుండి రక్షించండి

- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు హలీంపాషా



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 10 (జనం సాక్షి)** జిల్లా కేంద్రంలోని లేబర్ ఆఫీసులో దళారుల బెడద నుండి ప్రజలను కాపాడాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు హలీం బాషా సోమవారము జిల్లా కలెక్టర్ సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. బ్రోకర్ల రాజ్యం, లేబర్ ఆఫీసుల్లో కార్మికుల బీమా, లేబర్ కార్డులు, డెత్ క్లెయిమ్స్, సంక్షేమ పథకాల విషయం లో అధికారులకు డైరెక్ట్‌గా వెళ్లడం కష్టంగా మారిందనీ,సహాయ లేబర్ ఆఫీసులు విధుల్లో ప్రభుత్వ ఉద్యోగులే కాక, ఉద్యోగులకు దగ్గరగా ఉండే దళారులకు పని చేస్తున్నారని, వారు డబ్బు తీసుకుని లభించాల్సిన ప్రభుత్వ ప్రయోజనాలు కమిషన్ రూపంలో పంపిస్తున్నారనీ, లబ్ధిదారులు, బ్రోకర్లు, లేబర్ ఆఫీసుల్లోని ప్రైవేట్ వ్యక్తులు,అనధికారిక డాక్యుమెంట్ రైటర్లు, ప్రజలకు ఉన్న సమస్యలులేబర్ కార్డుల మంజూరుకు కుల సంఘాల నేతల, బ్రోకర్ల మధ్యవర్తిత్వం వల్ల ధరలు పెరిగిపోతున్నాయనీ లేబర్ కార్డు కోసం రూ.1000-20,000 వరకు లంచం డిమాండ్ చేస్తున్నారని,డెత్ క్లెయిమ్ లకు కూడా లంచం నిర్లక్ష్యంగా అడుగుతున్నారనీ, ఏ పని చేసినా, నేరుగా చేసే సందర్భం కొద్దిసార్లే దర్శనమిస్తోందనీ,ప్రస్తుతం లేబర్ ఆఫీసుల్లో బ్రోకర్ల రాజ్యం, అవినీతి, అక్రమాలు తీవ్ర సమస్యగా మారిందనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు హలీంపాషా, ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ తదితరులు పాలుగోన్నారు.



## మాలల రణభేరి విజయవంతం చేద్దాం

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నారాయణ

**కృష్ణ, నవంబర్ 10 (జనం సాక్షి):** మాలల హక్కుల సాధన కోసం ఈ 23న, మాలల రణభేరి మహాసభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సోమవారం కృష్ణ మండలం హిందూపూర్ గ్రామం అంబేద్కర్ విగ్రహం దగ్గర కరపత్రాలను విడుదల చేశారు. నవంబర్ 23న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్‌లో జరుప తలపెట్టిన మాలల రణభేరి మహాసభ విజయవంతం కోసం మాలల చైతన్య యాత్ర లో భాగంగా మహబూబ్ నగర్‌కు వచ్చిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు అనంతరం వారు మీడియా తొ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత జనాభా లెక్కలు లేకుండా, ఎలాంటి ఎంపరికల్ డేటా తీసుకోకుండా సుప్రీం కోర్టు సూచనలను పాటించకుండా 2011 జనాభా లెక్కలతో వర్గీకరణ చేసిందని, రోస్టర్ పాయింట్ల కేటాయింపు లోను మాలలకు తీవ్ర నష్టం జరిగేలా సబ్ కమిటీ సభ్యులు కుట్రపూరితంగా చేశారని అన్నారు.

## కంప చెట్లను తొలగించాలి

- కమిషనర్ వినతి



**అమరచింత, నవంబర్ 10 (జనం సాక్షి)** భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం అమరచింత మున్సిపల్ కమిషనర్ హిందూ స్మశాన వాటికలో గతంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బంగ్లా లక్ష్మీకాంత రెడ్డి తన సొంత నిధుల తో హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందని దానిని ప్రారంభించుటకు విద్యుత్ తీగల కనెక్షన్ కొరకు దాదాపు 3 వీధి స్తంభాల ఏర్పాటు అవసరం ఉంది. కనుక స్మశాన వాటికలో దహన సంస్కారాలకు అవసరమైన నీటి వసతి సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తన సొంత నిధులతో నీటి కోసం అడ్డుగా ఉన్న ముళ్ళ కంపచెట్లను తొలగించాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ మంగ లావణ్య అంజన్, జిల్లా ఉపాధ్యక్షులు మేరువ రాజు మండల ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు ఒగ్గు వెంకటేష్ సీనియర్ నాయకులు క్యామ భాస్కర్, పారుపల్లి సురేష్ ,భూత్ అధ్యక్షులు క్యామ భరత్ స్వాగత్ నరసింహ, నామాల నరేష్ తిరుమల నరసింహా శ్రీధర్ ,హరికృష్ణ ,సందీప్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆర్ఎంఓని కలిసిన దార భాస్కర్



**జడ్చర్ల, నవంబర్ 10 (జనంసాక్షి):** మహబూబ్ నగర్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్ ని సోమవారం టిపిసిసి కోఆర్డినేటర్, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు దార భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రీజియన్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. రీజినల్ సెక్రెటరీ దార సుందర్ ఆధ్వర్యంలో రీజినల్ మేనేజర్ని కలిసి అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అనంతరం నూతన గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన దార భాస్కర్ ని రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ సత్కరించారు. ఉద్యోగుల సమస్యలపై అన్ని వేళలా పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారం కొరకు కృషి చేసిన దార భాస్కర్ గారికి ఆర్టీసీ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిన్ని కృష్ణ నాయక్ , భాగ్య, సరోజ, విజయ్, కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.